రాగం: శివరంజని

తాళం: ఆది

అతని పాడెదను అది వ్రతము
చతురుని శేషాచల నివాసుని

1. సనకాదులు ఏ సర్వేశుగొలిచిరి
అనిశము శుకుడెవ్వని దలచె
మునుధృవుడేదేవుని సన్నుతించె
ఘన నారదుడే ఘనుని పొగడెను

2. ఎలమి విభీషణు డేదేవుని శరణనె
తలచె భీష్ముడే దైవమును
బలు ప్రహ్లాదుని ప్రాణేశుడెవ్వడు
ఇలలో వశిష్ఠుడే మూర్తి దెలిసె

3. పురిగొని వ్యాసుడే పురుషుని చెప్పెను
తిరముగ అర్జునుని దిక్కెవ్వడు
మరిగిన అలమేల్మంగపతి ఎవ్వడు
గరిమల శ్రీవేంకటేశుడీతడు